# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఫిబ్రవరి 05, 2013

## బీజేపి సీనియర్ నాయకుడు డాక్టర్ మురళి మనోహర్ జోషి గారి పత్రికా ప్రకటన

ఐక్య రాజ్య భద్రతా మండలి (యు.ఎన్.ఎస్.సి.) యెక్క ఆంక్షల కమిటీ జూన్ 2009లో చేసిన తీర్మానం, యు.ఎస్. ట్రెసరీ విభాగం జులై 2009లో చేసిన బహిరంగ ప్రకటన, ఎల్.ఇ.టి. యెక్క ప్రధాన సమన్వయకర్త అరీఫ్ క్వస్మాని సంజోత ఎక్స్‌ప్రెస్స్ పేలుడు కార్యక్రమానికి ఆర్థిక మద్దతును ఇవ్వగా అల్ ఖైదా దానికి కావలసిన మనుషులను అందచేసిందని తెల్పాయి. ఈ పేలుడు అమలు కొరకు పాకిస్తానుకి చెందిన తీవ్రవాదులను కిరాయికి తీసుకొన్నట్టు జనవరి 2010లో పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల శాఖా మంత్రి రహమాన్ మాలిక్ చెప్పినట్టు కూడా వాటిలో పేర్కొన్నారు. డేవిడ్ కోలేమన్ హేడ్లే మూడవ సతీమణి ఫైజా ఔతల్హ చెప్పినట్టు (2008 లో చెప్పిన విషయం 2010లో బహిరంగం అయ్యింది) హేడ్లే కూడా ఆ పేలుడు సంఘటనలో పాల్గొన్నారు, తనకు తెలియకుండానే తానుకూడా అందులో పాల్గొనట్టు ఆమె చెప్పినట్టు ఈ నివేదికలు బయట పడుతున్నది (పారాలు 21 నుండి 26 వరకు); అంతేగాక సిమి (ఎస్.ఐ.ఎం.ఐ.) నాయకులు ముందు ప్రాబల్యం క్రింద ఇచ్చిన సాక్ష్యాల (2007లో ఇవ్వగా వాటిని 2008లో బహిరంగం అయినవి) ప్రకారం, వారు ఆ విధ్వంసంలో పాల్గొన్న పాకిస్తానీయులకు మద్దతును ఇచ్చినట్టు తెలిపారు.

ఈ విషయాలన్నీ బహిరంగంగా తెలిసినప్పటికీ, అవి అన్నీ పాకిస్తాన్ యెక్క పాత్రను, కరాచి వ్యాపారి అరీఫ్ క్వస్మాని, ఎల్.ఇ.టి., అల్ ఖైదా, హేడ్లే, ఆయన మూడవ సతీమణి ఫైజా ఔతల్హ లు దానిలో పాల్గొన్నారనీ, ఇండోర్ లోని సిమి దానికి మద్దతును ఇచ్చిందని తెలుస్తున్నప్పటికీ, జాతీయ పరిశోధనా సంస్థ (ఎన్.ఐ.ఎ.) వాటిని త్రొక్కి పెట్టింది. ఇలా బహిరంగంగా ఉన్నన ఆధారాలే ఈ పేలుడు కేసులో ఎన్.ఐ.ఎ. కోర్టులో ప్రవేశపెట్టిన పిర్యాదును విచ్చిన్నం చేస్తున్నాయి.

యు.ఎన్. ఆంక్షల కమిటీ వెలుగులోకి తెచ్చిన ప్రకృతిసిద్ధమైన, నమ్మదగిన సాక్ష్యాలు ఇలా ఉన్నాయి

(a) జూన్ 2009లో యు.ఎన్.ఎస్.సి. ఆంక్షల కమిటీ తీర్మానంలో (పారా 18), యు.ఎస్. ట్రెసరీ విభాగం జూలై 2009లో చేసిన బహిరంగ ప్రకటనలో (పారా 19) ఎల్.ఇ.టి. యొక్క ప్రధాన సమన్వయకర్త అరీఫ్ క్వస్మాని సంజోత పేలుడు కార్యక్రమానికి ఆర్థిక మద్దతును ఇవ్వగా అల్ ఖైదా దానికి కావలసిన మనుషులను అందచేసింది;

(b) ఈ పేలుడు అమలు కొరకు పాకిస్తానుకి సంబంధించిన తీవ్రవాదులను కిరాయికి తీసుకొన్నట్టు జనవరి 2010లో పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల శాఖా మంత్రి రహమాన్ మాలిక్ చెప్పారు (పారా 20);

(c) డేవిడ్ కోలేమన్ హేడ్లే మూడవ సతీమణి ఫైజా ఔతల్లా చెప్పినట్టు (2008 లో చెప్పిన విషయాన్ని 2010లో బయటపెట్టారు) హేడ్లే కూడా ఆ పేలుడు సంఘటనలో పాల్గొన్నారు, తనకు తెలియకుండానే తానుకూడా అందులో పాల్గోనట్టు ఆమె చెప్పింది (పారాలు 21-26); చివరిగా

(d) సిమి (ఎస్.ఐ.ఎం.ఐ.) నాయకులు ముందు ప్రాబల్యం క్రింద ఇచ్చిన సాక్ష్యాల (2007లో ఇవ్వగా వాటిని 2008లో బయటపెట్టారు) ప్రకారం, వారు ఆ విధ్వంసంలో పాల్గొన్న పాకిస్తానీయులకు మద్దతును ఇచ్చారు (పారా 10);

ఇవన్నీ కలిసి ఎన్.ఐ.ఎ. చేసిన ఫిర్యాదును విచ్ఛిన్నం చేస్తున్నాయి, అంతేగాక అవి ఇప్పటి రాజకీయ పాలకుల అంతర్మదనాన్ని కూడా బయట పెడుతున్నాయి.

(ఒ.పి. కోహ్లి)

కేంద్ర కార్యాలయ అధికారి